ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -175 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 18 ఏప్రిల్ 2025

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ జాబితాలో ప్రకటన**

**-తనకు దక్కిన అరుదైన అవకాశమన్న రామ్మోహన్**




2లో

# మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

**మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని**



అమరావతి

**ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మిగతాది 2లో...



**గోశాల వ్యవహారంపై**

# హైడ్రామా..!

**భూమనకు సవాల్ విసిరిన టిడిపి**

**మందీమార్బలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన**

**భారీగా కార్యకర్తలతో రాకుండా అడ్డుకున్న పోలీసులు**

**తోక ముడిచారంటూ భూమన ఎదురుదాడి**

**తిరుపతి,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :** టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని.. టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మిగతాది 2లో...



# ఏపీ మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఊరట

**వయోపరిమితి 44 ఏళ్లకు పెంపు**

- ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి పెంపు.
- వయోపరిమితి 42 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం.
- ఈ పెంపు ప్రస్తుత మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌కు మాత్రమే వర్తింపు.
- వయోపరిమితి లెక్కింపునకు కటాఫ్ తేదీగా 2024 జులై 1 నిర్ధారణ.
- రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ.

# పాస్టర్లకు ఏపీ ప్రభుత్వం గుడ్ ఫ్రైడే కానుక

- ఏపీలో 8,427 మంది క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనం
- నెలకు రూ. 5,000 చొప్పున విడుదల
- 2024 మే నుంచి నవంబర్ వరకు (7 నెలలు) విడుదల
- ఒక్కొక్కరికి మొత్తం రూ. 35,000 లబ్ధి

2లో

# డుమ్మా కొట్టిన విజయసాయి

**సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం**

**-మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపి**



2లో

# ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడి

**జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం**

**వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి**

**ఫ్యూచర్ సిటీలో పెట్టుబడికి అంగీకారం**

**సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ**

**హైదరాబాద్,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :** సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి.

# రాజ్యాంగాధిపతినే ఆదేశిస్తారా?

**రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది - గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :** గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

# వక్ఫ్ ఆస్తుల జోలికి వెళ్లం

**సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ**

**తదుపరి విచారణ వరకు యథాతథ స్థితి**

**సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ**

**కొత్త చట్టంపై స్టే ఇవ్వొద్దని అభ్యర్థన**

**అంగీకరించిన ధర్మాసనం**

**ప్రభుత్వ కౌంటర్‌పై తర్వాతి ఐదు రోజుల్లో రిజాయిండర్లు వేయాలని పిటిషనర్లకు ఆదేశం**

**విచారణ మే 5వ తేదీకి వాయిదా**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :** తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తుల జోలికి వెళ్లబోమని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. వక్ఫ్ సవరణ చట్టంపై ఎలాంటి స్టే ఇవ్వొదని అభ్యర్థించింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా నమోదైన పిటిషన్లపై, సుప్రీంకోర్టు లేవనెత్తిన అభ్యంతరాలపై సమాధానం ఇచ్చేందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని కోరింది. దీనికి అంగీకరించిన కోర్టు.. తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది. మిగతాది 2లో...

# ప్రత్యేక మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం పెంపు

**2019 ఏప్రిల్ 1వ తేదీ నుండి వర్తింపు**

**గౌరవ వేతనం రూ.45000కు పెంపుతో పాటు, మరో రూ.5000 రవాణా ఖర్చులకు**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



అమరావతి **ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :**
రాష్ట్రంలోని ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ క్లాస్-2 ల గౌరవ వేతనాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రత్యేక మెజిస్ట్రేట్లకు పెంచిన గౌరవ వేతనం కు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ల గౌరవ వేతనాన్ని నెలకు రూ. 30000 నుంచి రూ. 45000 కు పెంచినట్లు అలాగే రవాణా ఖర్చుల నిమిత్తం మరో రూ. 5000 మొత్తాన్ని నెలకు చెల్లించనున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఇందులో ముఖ్యమైన విషయం గౌరవ వేతనం పెంపుదల2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి వర్తించేటట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

**పాస్టర్ల గౌరవ వేతనంకు రూ. 30 కోట్లు విడుదల**

రాష్ట్రంలోని పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపు కోసం రూ. 30 కోట్లు బడ్జెట్ ను మైనారిటీ సంక్షేమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

2024 మే నెల నుంచి నవంబరు వరకు(7 నెలలు) పాస్టర్లకు గౌరవ వేతనాలు చెల్లింపు కోసం ఈ మొత్తాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు త్వరలోనే క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారి వారి బ్యాంక్ అకౌంట్లకు గౌరవ వేతనాన్ని జమ చేయడం జరుగుతుందని తెలిపారు.గుడ్ ఫ్రైడే ముందు రోజున ప్రభుత్వం పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు చెల్లింపు కోసం రూ. 30 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నదని అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలను మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

# ముందే వస్తానని...డుమ్మా కొట్టిన విజయసాయి

**సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం -మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపి**

అమరావతి,**ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :**
వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు- సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు డుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు-ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం కుంభకోణంపై మీడియా అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు-చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవా-క్కై-÷-కన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు- సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి

# గోశాల వ్యవహారం హైడ్రామా..!

(మొదటి పేజీ తరువాయి) ఈ క్రమంలో పోలీసులు భారీగా మోహరించారు. గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు.గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలకు గుంపులుగా రావద్దని వైసీపీ నేతలకు తిరుపతి పోలీసుల సూచించారు. గోశాలలో గోవుల మృతికి సంబంధించి కూటమి ప్రజా ప్రతినిధులు.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సవాళ్లపై పోలీసు శాఖ గురువారం ఈ ప్రకటన విడుదల చేసింది. కార్యకర్తలతో కాకుండా గన్ మెన్‌లతో గోశాలను సందర్శించి, మీడియాతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెళ్లిపోవాలని భూమన కరుణాకరరెడ్డికి పోలీసులు సూచించారు. శాంతి ర్యాలీ పేరుతో వందలాది కార్యకర్తలతో కాకుండా గన్ మెన్ లతో గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడవచ్చని కూటమి ఎమ్మెల్యేలు,



నాయకులను పోలీసులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి నుంచే తనను, తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని మాజీ ఛైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యాబై మందికి పైగా పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారని, తిరుపతి ఎస్పీ గోశాలలోని నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎస్పీతో కూడా ప్రభుత్వం అబద్ధం చెప్పిందని భూమన పేర్కొన్నారు. తమని గోశాల వద్దకు పంపలేదని, అందుకే రోడ్డుపై బైఠాయించామని భూమన చెప్పారు. ఎస్పీ గోశాలపై కూటమి నేతలు, భూమన పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గోశాల రావాలని సవాల్ విసిరిన వెంటనే నేను సిద్ధం అంటూ చాలెంజ్ స్వీకరించాను. నాతో సహా మా నేతలందరినీ హౌస్ అరెస్టు చేశారు. యాబై మందికి పైగా పోలీసులు నా ఇంటిని చుట్టుముట్టారు. నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారు. మమ్మల్ని వెళ్ళకుండా అడుగుఅడగునా అడ్డుకున్నారు. నాకు ఫోన్ చేసి గోశాలకు రావాలని ఎమ్మెల్యేలు కోరారు, వస్తానని వారికీ చెప్పాను. నాకు సవాల్ విసిరిన పల్లా శ్రీనివాస్ రాకుండా తోకముడిచారని అన్నారు.గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీ మోహన్, ఆరణి శ్రీనివాసులతో పాటు బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తదితరులు వెళ్లారు. అక్కడి నుంచే భూమన కరుణాకర్ రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని, క్షేత్రస్థాయికి రావాలని కోరారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని భూమనను కోరారు. గోశాలకు వస్తానని భూమన వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో గోశాల వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

# వక్ఫ్ ఆస్తుల జోలికి వెళ్లం

(మొదటి పేజీ తరువాయి)
వక్ఫ్ సవరణ చట్టంలోని పలు సెక్షన్లను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో 72కుపైగా పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. వాటిపై చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల త్రిసభ్య ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. అయితే పిటిషన్లలో లేవనెత్తిన అభ్యంతరాలు, ధర్మాసనం లేవనెత్తిన ప్రశ్నలపై సమాధానం ఇచ్చేందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. ఈ క్రమంలో వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయకుండా, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులు, కేంద్ర కౌన్సిల్‌లో సభ్యులుగా నియమించకుండా చట్టంలోని ఆయా సెక్షన్లపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధమైంది. దీనిని సొలిసిటర్ జనరల్ వ్యతిరేకించారు. పార్లమెంటులో విస్తృతంగా చర్చించి, మెజారిటీ సభ్యుల ఆమోదంతో కేంద్రం వక్ఫ్ సవరణ చట్టం చేసిందని.. ప్రభుత్వ వాదనలు వినకుండా స్టే ఇవ్వడం సరికాదని వాదించారు. %ప్రైవేటు ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించారంటూ దేశవ్యాప్తంగా లక్షల కొద్దీ విజ్ఞప్తులు రావడం వల్లే పార్లమెంటు వక్ఫ్ చట్టాన్ని సవరించిందని వివరించారు. కేవలం ఆయా సెక్షన్లను పైపైన చదివి చర్యలు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. వారం గడువు ఇవ్వడం వల్ల వక్ఫ్ ఆస్తులకు వచ్చే ముప్పేమీ ఉండదని.. స్టే ఇవ్వడం వంటి కఠిన చర్యలు చేపట్టవద్దని విజ్ఞప్తి చేశారు.వక్ఫ్ సవరణ చట్టంలోని పలు సెక్షన్లను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో 72కుపైగా పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. వాటిపై చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల త్రిసభ్య ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. అయితే పిటిషన్లలో లేవనెత్తిన అభ్యంతరాలు, ధర్మాసనం లేవనెత్తిన ప్రశ్నలపై సమాధానం ఇచ్చేందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. ఈ క్రమంలో వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయకుండా, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులు, కేంద్ర కౌన్సిల్‌లో సభ్యులుగా నియమించకుండా చట్టంలోని ఆయా సెక్షన్లపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధమైంది. దీనిని సొలిసిటర్ జనరల్ వ్యతిరేకించారు. పార్లమెంటులో విస్తృతంగా చర్చించి, మెజారిటీ సభ్యుల ఆమోదంతో కేంద్రం వక్ఫ్ సవరణ చట్టం చేసిందని.. ప్రభుత్వ వాదనలు వినకుండా స్టే ఇవ్వడం సరికాదని వాదించారు. ప్రైవేటు ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించారంటూ దేశవ్యాప్తంగా లక్షల కొద్దీ విజ్ఞప్తులు రావడం వల్లే పార్లమెంటు వక్ఫ్ చట్టాన్ని సవరించిందని వివరించారు. కేవలం ఆయా సెక్షన్లను పైపైన చదివి చర్యలు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. వారం గడువు ఇవ్వడం వల్ల వక్ఫ్ ఆస్తులకు వచ్చే ముప్పేమీ ఉండదని.. స్టే ఇవ్వడం వంటి కఠిన చర్యలు చేపట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఏపీ మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఊరట

## వయోపరిమితి 44 ఏళ్లకు పెంపు

అమరావతి,**ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ (%ణూజ%) కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. ఈ మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 42 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాలకు పెంచారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసింది.అయితే, ఈ వయోపరిమితి పెంపు ప్రస్తుత మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌కు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. భవిష్యత్తులో విడుదల చేసే నోటిఫికేషన్లకు ఈ సడలింపు వర్తించదని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.అభ్యర్థుల వయోపరిమితిని లెక్కించేందుకు గాను, 2024 జులై 1వ తేదీని కటాఫ్ తేదీగా నిర్ణయించినట్లు ప్రభుత్వం తన ఆదేశాల్లో తెలిపింది. ఈ నిర్ణయంతో వయోపరిమితి కారణంగా గతంలో అవకాశం కోల్పోయిన కొంతమంది అభ్యర్థులకు కూడా ఈసారి మెగా డీఎస్సీ పరీక్ష రాసేందుకు మార్గం సుగమమైంది.

# జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

## దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఇడి

అమరావతి,**ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :**జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

------------------

# మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)
మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

----------------

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,**ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :** వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో తెదేపా ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వ ప్రతిభ కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఇందులో ఎపి నుంచి రామ్మోమన్ నాయుడు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ' యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు.నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడం ఏపీకి, భారత్‌కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

------------------

# లిక్కర్ కేసు విచారణలో మిథున్ రెడ్డికి ఊరట

## లాయర్‌ను అనుమతించాలన్న వినతికి హైకోర్టు ఓకే

అమరావతి,**ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :**



లిక్కర్ స్కాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది ఇదే కేసులో శుక్రవారం విచారణకు హాజరు కావాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే.. కానీ, ఒకరోజు ముందుగానే సిట్ విచారణకు వస్తానని విజయసాయిరెడ్డి సమాచారం ఇవ్వడం.. సిట్ అంగీకరించడం జరిగిపోయాయి.. అయితే విజయసాయి గురువారం సిట్ విచారణకు డుమ్మా కొట్టారు. మరోవైపు, ఏపీ హైకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట దక్కింది.. ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. లిక్కర్ స్కాంలో సిట్ విచారణకు న్యాయవాదిని అనుమతించింది.. అయితే, విచారణ సమయంలో స్టేట్‌మెంట్ రికార్డు చేయటంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశాలు ఇచ్చింది హైకోర్టు.. స్టేట్‌మెంట్ ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి లాయర్ కోరగా.. విజిబుల్ సీసీ కెమెరాలు ఉన్న చోట విచారణ జరపాలని న్యాయస్థానం ఆదేశించింది.. కాగా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని కూటమి నేతల ఫిర్యాదుతో విచారణ మొదలు కావటం.. ఓ సిట్ ను విచారణకు నియమించటం.. గత పదినెలలుగా విచారణ సాగుతూనే ఉన్న విషయం విదితమే.. అయితే, కూటమి ప్రభుత్వానికి ఊహించని విధంగా మాజీ వైసీపీ కీలక నేత సాయిరెడ్డి మద్యం కేసులో కర్త, కర్మ, క్రియ మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ చేసిన లీక్స్ ఏపీ పాలిటిక్స్ లో ప్రకంపనలు సృష్టించాయి.. అంతేకాదు, మద్యం కేసులో విచారణకు వస్తే తనకు తెలిసిన సమాచారం మొత్తం సిట్ అధికారులకు ఇస్తానని గతంలోనే సాయిరెడ్డి ప్రకటించారు..

# ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

## భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు



**తిరుపతి,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :ది** ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్‌మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు- తితిదే సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు.అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్‌రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని.. క్షేత్రస్థాయికి రావాలని కోరారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్ భూమనకు ఫోన్ చేశారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని ఆయన్ను కోరారు. ఎమ్మెల్యేల ఫోన్ నేపథ్యంలో గోశాలకు వస్తానని భూమన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.

-----

# ప్రొద్దుటూరులో భారీగా నగలు స్వాధీనం

## 18 కిలోల ఆభరణాలను పట్టుకున్న పోలీసులు

**కడప,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :** కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో భారీగా బంగారం పట్టుబడింది. ప్రొద్దుటూరు ఆభరణాల తయారీకి, బంగారం క్రయవిక్రయాలకు ప్రతీతి. అయితే 18 కిలోల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆభరణాల విలువ దాదాపు రూ.15 కోట్లకుపైగా ఉంటుందని పోలీసుల అంచనా.గురువారం ప్రొద్దుటూరులోని రామేశ్వరం బైపాస్ రోడ్డులో పోలీసులు.. వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కారులో పలు సూట్ కేసుల్లో భారీగా బంగారాన్ని తరలిస్తున్నట్లు- వారు గుర్తించారు. ఆ క్రమంలో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతో పాటు వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత వారిని పోలీసులు ప్రశ్నించారు.ఈ సందర్భంగా కారులో బంగారాన్ని లెక్కించగా.. 18 కేజీల ఉన్నట్లు లెక్క తేలింది. దీని విలువ రూ. 15 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ బంగారం హైదరాబాద్‌లోని ఓ నగల దుకాణానికి చెందినదని వారు పోలీసులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ బంగారానికి సంబంధించిన రసీదుల గురించి వారు ఆరా తీస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు తెలియ జేశారు. ఈ నేపథ్యంలో బంగారం నగల దుకాణం వారితో పోలీసులు మాట్లాడుతూన్నారు. బిల్లు ఉన్నాయా? లేదా అంటూ బంగారం దుకాణం యజమానులను ప్రశ్నిస్తున్నారు. ఆదాయపన్ను శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాటి విలువను లెక్కించారు. అవన్నీ హైదరాబాద్‌లోని ఓ బంగారం దుకాణానికి చెందినవిగా గుర్తించారు. బంగారు ఆభరణాలతో పాటు లభించిన బిల్లులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. వీటిపై విచారణ జరిపి సక్రమమని గుర్తిస్తే వారికి అందచేస్తామని పోలీసులు తెలిపారు.

# పోక్సో కేసుల్లో 20శాతంమంది మైనర్లే

## హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**విశాఖపట్టణం,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :**




ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటు-న్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటు-న్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టు-గా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు- చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని అనిత సూచించారు.

# ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్

## సిఎస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ



**అమరావతి,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి** :చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోపైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు- ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

-------------

# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !



**ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :** సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే

గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.

కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

# బాబు కలల ప్రాజెక్టుకు 'మట్టి' పరీక్ష!

ఏపీ సీఎం చంద్రబాబు కలలు కంటున్న కీలక ప్రాజెక్టు పోలవరం. దీనిని 2029 లోపే పూర్తి చేసి.. ప్రారం భించాలని కూడా ఆయన నిర్ణయించారు. తాజాగా కేంద్రం నుంచి వచ్చిన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగాడియాకు కూడా.. %--%పోలవరం ప్రారంభోత్సవానికి మిమ్మల్ని ఆహ్వానిస్తాం. మీరు ఎంత బిజీగా ఉన్నా.. రావాల్సిందే%--% అని తేల్చి చెప్పి ముందస్తు ఆహ్వానం కూడా పలికారు. అలా.. కీలకంగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టుకు ఇప్పుడు %-%మట్టి%-% పరీక్ష పెడుతోంది. క్యాన్సర్ తప్పదు, నిపుణుల హెచ్చరిక! వరదులు.. ఆటు పోట్ల కారణంగా.. భూమిలో లవణాలు కోల్పోయినట్టు ప్రాజెక్టు రంగ నిపుణులు చెబుతు న్నారు. కొన్ని మీటర్ల లోతుకు వెళ్తే.. మట్టికి ఆకర్షణా శక్తి తగ్గి.. పట్టు పెంచుకునే లక్షణం కోల్పోయినట్టు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర జలవనరుల శాఖ.. రెండు రోజుల కిందట.. మృత్తికా పరీక్షల నిపుణులను పోలవరం ప్రాజెక్టు వద్దకు పంపించింది. సదరు అధికారులు పోలవరం చుట్టుపక్కల చేపట్టా ల్సిన నిర్మాణాలకు సంబంధించి మట్టి పరీక్షలు చేస్తున్నారు. సెంట్రల్ మెటీరియల్



అండ్ సాయిల్ రీసెర్చ్ సెంటర్ నిపుణులు బి. సిద్దార్థ్ హెడావో, విపుల్ కుమార్ గుప్తా, జలవనరుల శాఖ అధికారి నిర్మల తదితరులు శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పరిధిలోని దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఈ మట్టిని స్థానికంగా లేబరేటరీలో పరీక్షించడం తో పాటు, మరింత సూక్ష్మంగా తమ కేంద్ర కార్యాలయం లో పరీక్షించేందుకు సేకరించారు. స్థానికంగా, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ సెంటర్ లో నిర్వహించే పరీక్షల్లో వచ్చిన ఫలి తాల ఆధారంగా పోలవరం ప్రాజెక్టులో అవసరమైన ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకవేళ మట్టిలో నాణ్యత లోపిస్తే.. ఏం చేయాలన్న దానిపై నిపుణుల కమిటీ చర్చించి.. నిర్ణయం తీసుకోనుందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. వరదలు.. భూమిలోపల సంభవించే ఆటుపోట్ల కారణంగానే.. నాణ్యత లోపిస్తుందని.. అలాంటి చోట భారీ నిర్మాణాలుచేపట్టినా.. సుదీర్ఘకాలం మన్నికగా ఉండబోవన్నది వారి వాదన. మరి ఏం జరుగుతుందో చూడాలి

# రక్తం గడ్డకట్టక పోవడం కూడా ఓ రకం వ్యాధే

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి ::**ఏటా ఏప్రిల్ 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవ జరుపుకుంటారు. .హిమోఫిలియా వ్యాధి మరియు ఇతర రక్తస్రావ లోపాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం... ఏప్రిల్ 17 నే ఎందుకు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియా ను స్థాపించిన ఫ్రాంక్ ష్నాబెల్ ఏప్రిల్ 17 న జన్మించాడు.ఈయన జ్ఞాపకార్థం ఈయన పుట్టినరోజైన ఏప్రిల్ 17 ను ప్రపంచ హిమోఫిలియా దినోత్సవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. హిమోఫిలియా అంటే.. మనిషికి గాయం అయినప్పుడు రక్తం కారుతుంది. అయితే, కొంతసేపటి తరువాత రక్తం గడ్డకట్టుతుంది. రక్తం గడ్డకట్టకుండా, రక్తం కారడాన్ని హిమోఫిలియా అంటారు. హిమోఫిలియాను ప్రధానంగా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. హిమోఫిలియా ఎ రకంలో ఫ్యాక్టర్ 8 లోపం, బి రకంలో ఫ్యాక్టర్ 9 లోపం కనబడుతుంది. దాదాపు 90శాతం మందిలో ఎ రకమే కనబడుతుంది. మరో 9 శాతం మందిలో బి రకం, మిగతా ఒక శాతం మందిలో ఫ్యాక్టర్ 11, 5 లోపం వంటి ఇతరత్రా రకాల




హిమోఫిలియా కనబడుతుంది. 70 శాతం వంశపారంపర్యంగానూ, 30 శాతం ఆకస్మిక జన్యు మార్పిడి కారణంగా, పుట్టుకతో వచ్చే ఈ వ్యాధి వలన వ్యాధిగ్రస్తులు ఏటా పెరుగుతున్నారని సర్వేలు చెబుతున్నాయి.ఎక్కువ శాతం మగపిల్లలోనే ఈ వ్యాధి ఉంటుంది. ప్రతి పదివేల మందిలో ఒకరికి ఈ వ్యాధి ఉంటుంది. వ్యాధిని గుర్తించడం ఎలా.. రక్తం గడ్డకట్టకపోవడం ఈ వ్యాధి ప్రధాన లక్షణం.శరీరంలో గాయాలు అయినప్పుడు, ఏదైనా శస్త్ర చికిత్స జరిగినప్పుడు, ప్రమాదాలు జరిగినపుడు రక్తం గడ్డకట్టకుండా నిరంతరంగా రక్తం స్రవించడం, గాయాలు మానకపోవడం, ముక్కు నుండి రక్తం కారడం, చిగుళ్లు, మల, మూత్రం ద్వారా రక్తం స్రవించడం. సమస్య తీవ్రంగా ఉన్నవారిలో ఇంజెక్షన్ తీసుకున్న చోట పెద్దగా ఉబ్బటం, అక్కడక్కడా చర్మం నల్లగా కమిలినట్టు కనిపించటం వంటివీ వేధిస్తుంటాయి. కొందరికి ఎలాంటి కారణం లేకుండానే ఉన్నట్టుండి ఒంట్లోనూ రక్తస్రావం కావొచ్చు. ఇలా కండరాల్లోకి, కీళ్లలోకి రక్తస్రావం కావటం వల్ల తీవ్రమైన నొప్పి, వాపుతో పిల్లలు విలవిల్లాడిపోతారు. తరచుగా రక్తస్రావమైతే కీళ్లు పెద్దగా ఉబ్బి, ఆకారం మారిపోవచ్చు. ఈ అవకరం శాశ్వతంగానూ ఉండిపోతుంది. కాబట్టి దీనిపై అవగాహన కలిగి ఉండటం అవసరం. గాయం నుంచి స్రవిస్తున్న రక్తం ఎంతకీ గడ్డకట్టకపోతే, ఐసు గడ్డను గాయంపై పూసి, తక్షణమే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

# పారిశుద్ధ్య తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

**-మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 17:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని సిఎస్ కు నివేదించారు. గ్రామీణ/ మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక డ్రైవ్ తో చేపట్టడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రాలకు తరలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాలలో చెత్త సేకరణ పోగయ్యే ప్రదేశాలను గుర్తించి చెత్తాచెదారం తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీఎస్ కు నివేదించారు.

వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు,వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధికమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లకు సిఎస్ సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు, తాగునీటి చెరువులను నీటితో నింపడం, చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్లను సూచించారు.

# ఎంపి బైరెడ్డి శబరి ని మర్యాద పూర్వకంగా కలిసిన బేడ బుడగజంగాలు.



ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 17: కర్నూలు నగరం నందు నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసిన బేడ బుడగజంగం రాష్ట్ర అధికార ప్రతినిధి, నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పార్లమెంట్ నందు బేడ బుడగజంగాల గురించి ప్రస్తావించిన ఎంపీ శబరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాక రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన బేడ బుడగజంగాలను ఏస్సి జాబితాలో చేర్చాలని కేంద్రానికి లేఖ పంపిన సీఎం చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలుపుకుంటు,మరొక సారి ఢిల్లీ పార్లమెంట్ నందు మా కులము బేడ బుడగజంగం గురించి ప్రస్తావించి రేపు జరగ బోయే మెగా డిఎస్సి లో కూడా మా కులమును ఎస్సిలు గా గుర్తించి రిజర్వేషన్ కల్పించాలి అని అంతే కాక స్కూల్, కాలేజీలు చదివే విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లలో ఎస్సి జాబితాగా చేర్చాలని అంతేకాక త్వరలో మాకు ఏస్సి సర్టిఫికెట్లు అందేలా చూడాలి అని ఎంపీ శబరి ని మా తరుపున మా బేడ బుడగజంగం కులము తరుపున మర్యాద పూర్వకంగా కోరుకుంటున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగజంగాల డివిజనల్ అధ్యక్షులు శిరసాల జమ్మన్న, శివశంకర్, సుధాకర్,రమణ,మౌలాలి,రామకృష్ణ తదితర బేడ బుడగ జంగాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శక్తి యాప్ రిజిస్ట్రేషన్ ద్వారా విస్తృత ప్రయోజనాలు.

## -ఇన్స్పెక్టర్ జయరాములు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 17:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణ కేంద్రంలోని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో నంద్యాల శక్తి టీం బృందాల సహకారంతో నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ మహిళ కళాశాల నందు శక్తి ఆప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి మరియు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు, అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జయరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో నుండి డౌన్లోడ్ చేసి సెల్ఫోన్ లలో నిక్షిప్తం చేసుకోవాలని తద్వారా ఆపద సమయంలో తక్షణ సహాయం కొరకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం ఈ యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలి అనేది వివరించడం జరిగింది. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు అనగా బాల్య వివాహాలు, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్ , రోడ్డు ప్రమాదాల నివారణ,మాదకద్రవ్యాలు రవాణాచేసిన ,వినియోగించిన, అమ్మిన చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని కావున మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా వాటిని వినియోగించిన సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ సెల్ ఫోన్లలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే అవాంఛిత సందేశాలు లింకులను క్లిక్ చేయకూడదని, మరియు మీ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఎవరితోనో షేర్ చేయరాదని తెలియజేశారు. ర్యాగింగ్ చేయడం వలన జరిగే నష్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.

# రెవెన్యూ అంశాలపై తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించండి.

**-ప్రభుత్వ భూములకు సంబంధించి రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 17:** రెవెన్యూ అంశాలపై తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో రెవెన్యూ, రీసర్వే అంశాలపై రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డోన్ ఆర్డీఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవరించాలని తాసిల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఇటీవల కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు రోజుకు 11 గంటల చొప్పున అభివృద్ధిపై సమీక్ష చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటి ? వాటిని మండల స్థాయిలో ఏవిధంగా అమలు అవుతున్నాయో అనే అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారని... ఈ మేరకు రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో మెరుగైన రీతిలో సర్వీసులు అందించాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూములు గుర్తించడంలో రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు వున్నాయని... ఇందుకు తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి భూముల విస్తీర్ణం, సంబంధిత భూములు ఏ సర్వే నెంబరులో వుందో తెలుసుకోవడానికి ఇన్వెంటర్ రిజిస్టర్లు నిర్వహించాలని తాసిల్దార్లను ఆదేశించారు. గుజరాత్ రాష్ట్రంలో ఒక్క సెంటు ప్రభుత్వ భూమి ఉన్న కూడా వారు గుర్తించి ఆన్లైన్ లో నమోదు చేయడం వల్ల ఎక్కువ శాతం పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. రెవెన్యూ అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో విఆర్ఓ నుండి కలెక్టర్ స్థాయి వరకు భూ సమస్యలు ఏంటి ? వాటి పరిష్కారం సూచిస్తూ 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. అయితే రెవెన్యూ మంత్రి విజ్ఞప్తి మేరకు ఏప్రిల్ 30వ తేదిలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కు 90 శాతం రెవెన్యూ అంశాల పరిష్కారం కోసం రావడం జరుగుతుందన్నారు. ఆర్డీఓలు, తహశీల్దార్లు పరిష్కారం చేసే అంశాలు కూడా జిల్లా కేంద్రానికి రావడం ఏంటి అని ? ప్రశ్నించారు. కేవలం సుమోటో కేసులు మాత్రమే పరిష్కరించేలా చూడాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జిఓ.ఎం. ఎస్.నెం.30 ప్రకారం 150 చదరపు అడుగుల వరకు ఆక్రమణలకు గురైన భూములు నియమ నిబంధనల మేరకు ఉచితంగా క్రమబద్ధీకరణ కొరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రైవేటు భూములను 22(ఎ) కింద మార్పులు చేస్తే సంబంధిత తాసిల్దార్ లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అదే విధంగా వెబ్ ల్యాండ్ లో ఒకరి పేరుకు బదులు ఇంకొకరి పేరు మీద అనుచితంగా మార్పులు, చేర్పులు చేస్తే కూడ సంభవిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ల్యాండ్ అలినేషన్, ప్రైవేటు భూమిని 22(ఎ)లో చేర్చడం, ల్యాండ్ రెగ్యులరైజేషన్, అసైన్మెంట్ భూములు, ఆర్ఓఆర్-వెబ్ ల్యాండ్ తదితర రెవెన్యూ సమస్యల పరిష్కారంపై కలెక్టర్ సంపూర్ణ అవగాహన కల్పించారు.

# పేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా.

## -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 17:** పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా నిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలు కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ భాదితులకు వెంటనే మంజూరు చేసి ధైర్యం అందిస్తూ, ఆర్థిక భరోసా ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నా పేద రోగులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ముందుంటున్నారని ఎంపీ శబరి అన్నారు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడుకు చెందిన బాధితుడు గటిక రాంప్రసాద్ రెడ్డికి రూ. 2,15,300 లక్షలు, పాణ్యం నియోజకవర్గం లక్ష్మీపురంపేటకు చెందిన పి. సాయి ప్రియకు రూ. 56,273 వేలు, ఆళ్లగడ్డ కు చెందిన పి. చిన్న దస్తగిరికి రూ. 79,502 వేలు, బనగానపల్లెకు చెందిన కె. జయంతి కి రూ. 23,400 వేలు, కొత్తపల్లికి చెందిన గజ్జల వెంకట లక్ష్మి కి రూ. 50,431 వేలు, కానాలకు చెందిన ముక్కు తిరుపతిరెడ్డి కి రూ. 81,000 వేలు, బండి ఆత్మకూరు కు చెందిన పిట్టం వెంకట సుబ్బమ్మ కు రూ. 75,090 వేలు, నంద్యాల బొమ్మలసత్రం కు చెందిన సోమ జయమ్మ కు రూ. 25,227 వేలు, కర్నూలు వద్ద దొర్నిపాడుకు చెందిన జి. నాగేంద్ర కు రూ. 30,000 వేలు ఇలా మొత్తం రూ.6,36,223 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. తన లెటర్ ద్వారా పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు వెంటనే విడుదల చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు.

# వక్ఫ్ సవరణ చట్టం 2025పై సుప్రీంలో జరిగిన పరిణామాలను స్వాగతిస్తున్నాం

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీమాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.హఫీజ్ ఖాన్



**కర్నూలు ఏప్రిల్ 17 ఆంధ్ర ప్రగతి**
వక్ఫ్ సవరణ చట్టం 2025పై దేశసర్వోన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన నేపధ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు స్వార్ధ రాజకీయాల కోసం ముస్లిం, మైనార్టీలను అన్యాయం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పటికైనా ఎన్డీఏ నుంచి బయటికి వచ్చి ముస్లిం, మైనార్టీల పక్షాన నిలబడాలని హఫీజ్ ఖాన్ డిమాండ్ చేశారు. వక్ఫ్ (సవరణ) చట్టం 2025ను సవాల్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రింలో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై దేశసర్వోన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వారం గడువు కోరడం మనం చూశాం. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని తెలపడం, వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. ఇది మా ముస్లిం సమాజానికి గొప్ప రిలీఫ్, రాజ్యాంగం మాకు కల్పించిన ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి దశలోనూ అడ్డుకుంది. దీనిపై సుప్రింలో తప్పకుండా మాకు అనుకూలంగా తీర్పు వస్తుందని మేం బలంగా నమ్ముతున్నాం. ఈ కేసులో సీజేఐ లేవనెత్తిన అంశాలు కూడా చాలా కీలకంగా ఉన్నాయి. వక్ఫ్ ఆస్తుల విషయంలో సీజేఐ గారు సొలిసిటర్ జనరల్ను అడిగిన ప్రశ్నలే మేం ముందు నుంచి అడిగాం. ప్రభుత్వానికి సుప్రిం ఇచ్చిన నిర్ణీత గడువులో వారు సమాధానం ఇవ్వాలి. మా ముస్లింల తరుపున పోరాడిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు.

టీడీపీ మాత్రం స్వార్ధ రాజకీయాలు చేసి తడిగుడ్డతో మా ముస్లిం, మైనార్టీల గొంతు కోసింది. వీరి స్వార్ధ రాజకీయాలు ముస్లిం సమాజం గమనిస్తోంది. కచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఒక్క ఏపీలోనే కాదు దేశంలోని ముస్లింలు అంతా కూడా చంద్రబాబు, నితీష్కుమార్ల వైపు చూశారు, మా హక్కులు అణగదొక్కుతుంటే మా వైపు నిలవకుండా వీరిద్దరూ మైనార్టీల పక్షాన నిలవకుండా బీజేపీ అజెండాను దేశమంతా అమలుచేయడానికి పూర్తిగా సహకరించారు, ఇప్పటికైనా చంద్రబాబు తన వైఖరి మార్చుకోవాలి, మీపై బాధ్యత ఉంది, మీరు ఎన్డీఏ నుంచి బయటికి వచ్చి ముస్లిం, మైనార్టీల పక్షాన నిలబడాలని డిమాండ్ చేస్తున్నాను. రాబోయే రోజుల్లో కూడా వైఎస్సార్సీపీ ప్రతి అడుగులో కూడా ముస్లిం సోదరుల వెంట నడుస్తుంది, వారి తరుపున పోరాడుతుందని మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ చెప్పారు.

# పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించండి.

-పోషణ్ పక్వాడ ద్వారా పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 17:** జిల్లాలో బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అక్కడే విద్యనభ్యసించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులు, మండల, నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎంఈఓలు, తహాశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆర్డీఓలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డిఈఓ జనార్దన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదిలోపు బడిఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో జిఓఎంఎస్.117 ప్రకారం పాఠశాల సర్దుబాటు చేసిన తరుణంలో కొంత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి ప్రైవేటు పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సదరు జిఓలో సవరణలు చేస్తూ ప్రజా ప్రతినిధులు, పేరెంట్స్ కమిటీతో చర్చలు జరిపి ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఒకటవ తరగతిలో చేరాలనుకున్న అంగన్వాడీ పిల్లలను గుర్తించి చేర్చేలా స్పెషల్ ఆఫీసర్లు, తహాశీల్దార్లు, ఎంఈఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా మిగతా పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి విద్యను అందిస్తున్నాం, వారికి అందించే భోజన సదుపాయం, వారికి కల్పించే భద్రతా ప్రమాణాలపై పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడి పిల్లలు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఏప్రిల్ 8వ తేది నుండి 22వ తేది వరకు పోషణ్ పక్వాడ ఉత్సవాలు,ఏప్రిల్ 8వ తేది నుండి 22వ తేది వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషణ్ పక్వాడ ద్వారా పౌష్టికరమైన ఆహారం అందజేయడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా రక్తహీనత, ఎదుగదల లోపం, అనీమియా ఉండకుండా సంపూర్ణ ఆరోగ్యంగా పిల్లలు ఉండే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మునగాకు తినడం వల్ల రక్తహీనతకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు.





## అడవి బిడ్డలను అక్కున చేర్చుకున్న సంఘమిత్ర.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 17:** సంఘమిత్ర మనుషులను చూస్తూనే అభద్రతా భావంతో దూరంగా తొలగి పోయే చెంచులు సంఘమిత్ర సభ్యుల ప్రేమకు మురిసి వారి చేయి పట్టుకుని ఫోటోలు దిగుతున్నారు. దత్తత గూడేలలో నిరంతరం సేవల్లో, వైద్య సేవలతో పాటు దుస్తులు పంపిణీ కూడా భాగమే. మలమల మాడ్చే ఎండల్లో ఒల్లు కప్పుకోను జానెడు గుడ్డకు నోచుకోని అభాగ్యులకు దుస్తులు పంపిణీ చేసిన సంఘమిత్ర సభ్యులు.దత్తత గూడెమైన నాగలూటిలో జరిగిన కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాస్, కార్యదర్శి కర్నాటి నాగ సుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యుడు శ్రీ ఉసిరికాయల వెంకట రమణయ్య గౌడు, సేవా ప్రముఖ్ శ్రీ శ్రీనివాస్, బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమం.



**ఆంధ్రప్రదేశ్ చాగలమర్రి ఏప్రిల్ 17:** చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల నందు భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలవేసి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప ఉపాధ్యాయుడని, రాజ నీతిజ్ఞుడు అని, తత్వవేత్తమరియు పండితుడని అని కొనియాడారు. రాధాకృష్ణన్ గారు 1988 సెప్టెంబర్ 5 న మద్రాస్ రెసిడెన్సి తెలుగు కుటుంబంలో జన్మించారని, విద్యను అభ్యసించిన అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ గా విధులు నిర్వహించాడని, 1952 నుంచి 1962 వరకు భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతిగా సేవలందించారని, ఆయన సాహిత్యంలో నోబెల్ బహుమతి 16 సార్లు, నోబెల్ శాంతి బహుమతి 11 సార్లు నామినేట్ కావడం జరిగింది. ఆయన పుట్టినరోజు తేదీ నే ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుంది. 1962 నుంచి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం అనేది అమలులోకి రావడం జరిగింది. ఈయన 1975 ఏప్రిల్ 17 న మరణించడం జరిగిందని కావున సర్వేపల్లి రాధాకృష్ణన్ కి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాస్త్రీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# హజ్ యాత్రికులకు వసతుల కల్పన..!

## -వ్యాక్సినేషన్ ప్రారంభించిన మంత్రి ఫరూక్






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 17:
ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు అందరికి ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని నేషనల్ పీజీ కళాశాలలో జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు, నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షతన హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు1630 మంది యాత్రికులు వెళ్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ సెంటర్ల నుంచి వివిధ దశల్లో హజ్ కు బయలుదేరడం జరుగుతుందని అన్నారు.ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సలహాలు,సూచనలు పూర్తిస్థాయిలో అందిస్తూ పవిత్ర హజ్ యాత్ర దిగ్విజయంగా జరిగేలా నంద్యాల జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ చేస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మొదటి దఫా లో హజ్ కి వెళ్లే ప్రయాణికులకు వ్యాక్సినేషన్ ను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. అనంతరం హజ్ యాత్రకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా తయారుచేసిన బ్యాగ్ లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**-ఉర్దూ భాష ప్రాముఖ్యతపై పోస్టర్ విడుదల.**
ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉర్దూ భాష ప్రాముఖ్యత పై రూపొందించిన వాల్ పోస్టర్లను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాష మన దేశ భాష అని, గంగ జమున తేహజీబ్ కు (హిందూ, ఇస్లామిక్ సంస్కృతిక సమ్మేళనానికి) ఉర్దూ భాష ఒక అత్యున్నత ప్రతీక అని అన్నారు. ఉర్దూ భాష ఒక ప్రాంతం, ఒక వర్గం, ఒక మతానికి చెందినది కాదని, ఇది మన అందరి భాష అని పేర్కొన్నారు. మనందరం ఉర్దూ భాషను నేర్చుకోవడం, మాట్లాడడం నేర్చుకొని అందులోని మాధుర్యాన్ని చవిచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మహమ్మద్ గౌస్ పీర్, నేషనల్ కళాశాలల ఏవో రఫీ అహ్మద్, హాఫీజ్ అమ్జద్ బాషా, చాబోలు ఇలియాస్ , టింబర్ డిపో గఫార్ తదితరులు పాల్గొన్నారు.







# అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి చాగలమర్రి ఏప్రిల్ 17:**
చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామం పరిసరాల్లో అహోబిలం రహదారి నందు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గురువారం నాడు గణపతి పూజ కలశపూజ నవగ్రహ పూజ నిర్వహించి అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని జలాధివాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రిటైర్డ్ ఎస్సై నరసయ్య గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారునిర్వహించారు. వేద పండితులు నరసింహ ప్రసాద్ శాస్త్రి హిందూ సంప్రదాయ పద్ధతిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 18 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు విగ్రహ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమం, కోలాటం వంటి సాంస్కృతి కార్యక్రమాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సల్లా నాగరాజు కొండారెడ్డి సురేంద్ర శంకరాచారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపోలో కొనసాగుతున్న ఎన్ ఎం యు కార్మికుల నిరసనలు.




**ఆంధ్ర ప్రగతి చాగలమర్రి ఏప్రిల్ 17:**
రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా యాజమాన్యం అమలు చేస్తున్న చట్టాలను కార్మికులంతా ప్రతిఘటించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆళ్లగడ్డ డిపో సెక్రటరీ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో గురువారం ఎన్ఎంయు కార్మిక సంఘ నాయకులు విధులు బహిష్కరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్మికుల ప్రయోజనాలు కాపాడే విధంగా రూపొందించిన 1/19 సర్క్యులర్ ను వెంటనే అమలు చేయాలని రాజశేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల చనిపోయిన అయాన్ కుటుంబ సభ్యులను పరామర్శ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 17:
నిర్లక్ష్యం వహిస్తూ నీటి గుంతను పోర్చకుండా అయాన్ మరణానికి కారణమైన మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది మరియు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి. మున్సిపల్ అధికారుల మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల 7 సంవత్సరాల అయాన్ అనే బాలుడు మరణిస్తే వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి కూడా మున్సిపల్ కమిషనర్ మరియు ప్రజా ప్రతినిధులకు సమయం దొరకలేదా అని ప్రశ్నించిన ఎస్ డి పి ఐ నాయకులు. ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పార్కు నందు వాటర్ సప్లై మ్యాన్ హెూల్ కోసము తవ్విన గుంతను చాలా రోజులుగా పూడ్చకుండా అలాగే ఉంచడం వల్ల అక్కడ నీరు చేరడం వల్ల పార్కులో ఆడుకుంటూ ఆ నీటి గుంతలో 7 సంవత్సరాల అయాన్ అనే బాలుడు చనిపోవడం జరిగింది ఈ బాలుడి మృతికి కారణము నంద్యాల మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యపు ధోరణి అని లక్షల లక్షలు జీవితాలు తీసుకుంటూ పని పైన ఎటువంటి శ్రద్ధ లేకుండా మొదలుపెట్టిన పనిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యపు ధోరణితో ఒక బాలుడు చావుకు కారణమైన ఈ మున్సిపల్ కమిషనర్ ను వెంటనే డిస్మిస్ చేయాలని మరియు ఇటువంటి సంఘటన మరే కుటుంబంలో జరగకూడదని తెలిపారు. నంద్యాల మున్సిపాలిటీ అవినీతి అక్రమాలకు, నిర్లక్ష్యానికి అడ్డగా మారిందని ఎన్నో రోజుల నుంచి సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వము మున్సిపల్ కమిషనర్ పై మరియు మున్సిపల్ సిబ్బందిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం వల్లనే ఇటువంటి ప్రమాదాలు మరియు ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అదే విధంగా ఏదైతే దౌలత్ ఖాన్ మరణం విషయంలో ఇంతవరకు ఆ కుటుంబానికి న్యాయం జరగలేదు మరియు దౌలత్ ఖాన్ మృతికి కారణమైన మున్సిపల్ సిబ్బంది గానీ మున్సిపల్ కమిషనర్ పై గాని ఎటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకోలేదు అది మరవక ముందే మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మరొక బాలుడు చనిపోవడం చాలా బాధాకరం ఈ సంఘటనపై నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ అధికారులపై కాంట్రాక్ట్ పై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం చాలా సిగ్గుచేటు నంద్యాల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నంద్యాల పట్టణంలో మరి ఎన్ని చావులు చూడాల్సి వస్తుందో అని ప్రజలందరూ వాపోతున్నారు.
అయాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నంద్యాల అసెంబ్లీ నాయకులు మాజీద్ ఖాన్, అబ్దుల్ కలాం, కరీముల్లా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





# టిడిపికి ఒక న్యాయం.! వైసిపికి మరోలా న్యాయమా..?

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 17:
పోలీసులు దిగజారుడు ఉద్యోగాలు చేస్తున్నారు అని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మండిపడ్డారు. టిడిపి నాయకులకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. 4వ పట్టణ సిఐ టీడీపీ నాయకులకు కొమ్ము కాస్తున్నాడు అని మండిపడ్డారు. సిఐ పోలీసు డ్రెస్ తీసివేసి పచ్చ రంగు బట్టలు వేసుకొని డ్యూటీ చేస్తే బాగుంటుందని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు అది గుర్తుపెట్టుకొని ఉద్యోగాలు చేయండి అని పోలీసులకు హెచ్చరించారు. ఒక నాయకుడు పై బురదచల్లే ముందు నిజామా కాదా అని తెలుసుకొని మాట్లాడాలే తప్ప అబద్ధపు మాటలు మాట్లాడడం సరికాదు అని అన్నారు.ఎంపీ శబరి నాపై అబద్ధపు





మాటలు మాట్లాడుతూ జగన్నాథ గట్టు పై కబ్జా చేశాను అన్నట్లు మాట్లాడడం కరెక్ట్ కాదు మీకు చేతనైతే రికార్డెడ్ గా నిరూపించండి అని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.ఎంపీ కి విజ్ఞప్తి రేషన్ బియ్యన్ని ఏవిధంగా పట్టుకున్నారో అదే విధంగా వైన్ షాపులను బార్ షాపులాగా మార్చుకొని అమ్ముకుంటూ, గ్రామాల్లో బెల్ట్ షాపులు నడుపుకుంటుంటే ఇవి ఏవి మీ కంటకనపడవా అని అన్నారు.. మీకు చేతనైతే ఎక్సైజ్ అధికారులను తీసుకొని పోయి దాడులు చేయండి అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.

# పరీక్షలు మార్కులే జీవితమా?

## విద్యార్థుల మానసిక స్థితి పై అవగాహన కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 17: నంద్యాల జిల్లా కెరీర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఆత్మకూరులోని కేజీబీవి పాఠశాల అలాగే...కొత్తపల్లి మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాలల్లో "పరీక్షలు మార్కులే జీవితమా?" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిసిడిఓ నాగ సువర్చాలా నేతృత్వం వహించారు. 10వ తరగతి విద్యార్థులకు రాబోయే పరీక్షల, ఫలితాల పట్ల మానసికంగా దృఢంగా ఉండేలా ప్రోత్సహించడంతో పాటు, కేవలం పరీక్షలు మరియు మార్కులకే ప్రాధాన్యత ఇవ్వకుండా జ్ఞానసంపాదన, క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి లక్షణాలు జీవిత విజయానికి కీలకమని తెలియజేశారు. అభిరుచులు, సామర్థ్యాలను అంచనా వేసుకుని విద్యార్థులు కోర్సులను ఎంపిక చేసుకోవాలని అన్నారు. ఆశించిన స్థాయిలో మార్కులు రాకపోయినా ఒత్తిడికి గురికాకుండా మరింత కృషిచేసి విజయం సాధించవచ్చని , విద్యార్థులు జీవిత లక్ష్యాలను సాధించేందుకు మార్గదర్శనం అవ్వాలని.. మెంటల్ హెల్త్ కౌన్సిలర్లు శ్రీరామ్, నాగన్న, సునీత వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ కృష్ణబాయి పాల్గొన్నారు.

# కర్నూలు గోదాగోకులం నందు 2వేల మందితో విష్ణు సహస్రనామ పారాయణం.

## -శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 17:**
మహామహోపాధ్యాయ కవిశాబ్దిక కేసరి, ఉభయ వేదాంత పండితులు శాస్త్ర రత్నాకర, సత్సంప్రదాయ పరిరక్షణ సభ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్య స్వామి వారి శత జయంతి వేడుకల సందర్భంగా గత నాలుగు రోజులుగా కర్నూలు శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న శ్రీమద్రామాయణ మహా యజ్ఞం అత్యంత వైభవంగా జరుగుతున్నదని శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. గోదాగోకులం నందు గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ రఘునాథ ఆచార్యుల వారి విద్వత్తు అసామాన్యం. ఇరవై ఒక్క సంవత్సరాల వయస్సులో సమస్త వేద ధర్మశాస్త్రాల పాండిత్యాన్ని ఆపోసన పట్టి దేశంలోని పండితులందరికీ బహిరంగచర్చకు రమ్మని సవాలు విసిరిన ధీశాలి. మహా పండితులకు శ్రీ భాష్యాన్ని ముమ్మారు ప్రబోధించిన విద్వత్ శిరోమణి. శ్రీ విష్ణు సహస్రనామావళికి తెలుగులో 1200 పుటలతో విస్తృతమైన వ్యాఖ్యను సామాన్య మానవులకు సైతం అర్థమయ్యేలా రచించిన సాహితీ దిగ్గజం. 95 సంవత్సరాల వయస్సులో కూడా అసాధారణ జ్ఞాపక శక్తిని కలిగి సంస్కృత తెలుగు సాహిత్య ధార్మిక గ్రంథాలలోని అనేకమైన సందేహాలను తీర్చి, సనాతన ధార్మిక సంప్రదాయక జీవన విధానాల గురించి మార్గోపదేశం చేసిన మహానుభావులు. వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గీత నాలుగు రోజులుగా నిర్వహించబడుతున్న శ్రీ రామాయణ మహా యజ్ఞ పూర్ణాహుతి వారి తిరు నక్షత్ర పవిత్ర తిథి సందర్భంగా శుక్రవారం నిర్వహించబడుతోంది. రామాయణాన్ని విశ్వ శ్రేయః కావ్యంగా అభివర్ణించి అత్యంత ప్రచారం కల్పించిన వారి జయంతి సందర్భంగా శ్రీమద్రామాయణ



మహాయజ్ఞం నిర్వహించటము, అందులో భాగంగా రామాయణాన్ని గురించినటువంటి విభిన్న అంశాల పైన ప్రవచకులచే ప్రసంగాలు ఇప్పించటము జరుగుతున్నది. చివరి రోజున శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా వివిధ పీఠాధిపతులు, స్వామీజీలు, ముప్పది మందికి పైగా ఉభయ వేదాంత పండితులు పాల్గొని శ్రీ రఘునాథాచార్యుల వారి జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవలసిన ఆవశ్యకతను, వారి విశిష్టతను వివరిస్తూ వారికి నివాళులర్పిస్తారు. ఇంతటి పరమ పవిత్రమైన కార్యక్రమంలో 2000 మందికి పైగా భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం కూడా నిర్వహించబడుతోంది. లోకకల్యాణకారకమైన ఈ కార్యక్రమంలో నగర వాసులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని గోదా రంగనాథ స్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరికీ భోజనాలతో పాటు శ్రీ గోదా రంగనాయికి ప్రసాదాన్ని భక్తులందరికీ అందించనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞ సమన్వయకర్త డాక్టర్ తొగట సురేశ్ బాబు, గోదాపరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, డాక్టర్ నాగనారాయణ రావుపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గురువారం జరిగిన శ్రీమద్రామాయణం విశిష్టతపై హిందీ అద్యాపకులు యం. పార్వతి, తెలుగు ఉపాధ్యాయిని పసుపులేటి నీలిమ, అవధాని డాక్టర్ గంగుల నాగరాజు, యం గోపాలా చార్యులు, తదితరులు ప్రవచించారు.

# ఏప్రిల్ 19 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు.

## -7 మరియు 9 వ సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో.

## -రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 17:
ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటల కు నేరవాటి ఇంగ్లీష్ మీడియమ్ స్కూల్లో జిల్లా స్థాయి 7 , 9 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈనెల 18వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలి.ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.



# నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం

**హైదరాబాద్,ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి** :ఏటా ఏప్రిల్ 18న ప్రపంచ వారతస్వ దినోత్సవాలు జరుపుకుంటున్నాం. పురాతన కట్టడాల పరిరక్షణ కోసం ఏటా ఏప్రిల్ 18వ తేదీన వారసత్వ కట్టడాల పరిరక్షణ, వారసత్వ కట్టడాలను రక్షించుకోవాలని అవగాహన, ప్రచారం కోసం 1982లో మొదట ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మోనుమెంట్స్ అండ్ సైట్స్ (ఐకోమస్) ప్రారంభించగా, దాన్ని యునెస్కో 1983లో గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కట్టడాల్లో ఉత్సవాలను నిర్వహిస్తోంది. గతంలో రామప్ప నిర్మించి 800 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో ఆల యంలో ఉత్సవాలు నిర్వహించగా యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా ప్రకటించిన తర్వాత రామప్పతోపాటు దేశంలోని 40 ప్రపంచ వారసత్వ కట్టడాల్లో వేడుకలు నిర్వహించారు. ఇక నుంచి ఏటా



రామప్పలో ఉత్సవాలు జరుగనున్నాయని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు.ఆదేశిక సూత్రాల్లోని వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న అప్పటి భారతదేశ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు-చేసింది. ఈ ఇంటాక్ సంస్థకు దేశవ్యాప్తంగా 190 చాప్టర్లు ఉన్నాయి. దీనికితోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 17:**
ఏప్రిల్ 17 న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్థంతి సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో శ్రీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్థంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు..శ్రీ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5 , 1888 మద్రాసులో తిరుత్తణి లో సర్వేపల్లి వీరాస్వామి ,సీతమ్మ దంపతులకు జన్మించారు. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టిన మహనీయులు శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ గురువు మరో రూపమే సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచంలో తల్లిదండ్రుల తర్వాత మొదటి స్థానం గురువులకే దక్కుతుంది.ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే కాబట్టి వారిని గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం అవుతుంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ తత్వ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మహనీయులు. భారతరత్న ప్రవేశపెట్టిన తొలి సంవత్సరంలోనే భారతరత్న అవార్డు పొందిన మహనీయుడు. ఈయన 17- 4 -1975 స్వార్గస్తులైనారు. ఇటువంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి, కోరారు.



# అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి: షర్మిల

**అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనన్న షర్మిల**
**ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శ**
**హామీలన్నీ బుట్ట దాఖలు చేసి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్న**

**ఏప్రిల్ 17ఆంధ్ర ప్రగతి :**
ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు.

అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళు ,, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు



చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు.

ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి %ూ%1 మోదీ, %ూ%2 చంద్రబాబు, %ూ%3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.

"ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హెూదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# ఐపీఎల్ చరిత్రలో ఎన్ని సూపర్ ఓవర్ మ్యాచ్‌లు?




ఐపీఎల్ 2025లో తొలిసారిగా బుధవారం రాత్రి సూపర్ ఓవర్ జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ టై అవ్వడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించారు. ఐపీఎల్‌లో 17 సీజన్లు జరిగాయి. ఇప్పుడు 18వ సీజన్ జరుగుతోంది. అయితే ఇప్పటి వరకు 14 మ్యాచ్‌లలో సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది. ఐపీఎల్‌లో మొదటి సూపర్ ఓవర్ మ్యాచ్ 23 ఏప్రిల్ 2009లో జరిగింది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు తొలిసారిగా సూపర్ ఓవర్ ఆడాయి. ఇరు జట్లు కూడా 20 ఓవర్లలో 150 పరుగులు చేయడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. సూపర్ ఓవర్‌లో మొదటి బ్యాటింగ్ చేసిన కోల్‌కతా ఆరు బంతులు ఆడి 16 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దాన్ని రజాస్థాన్ నాలుగు బంతుల్లోనే ఛేదించి విజయం సాధించింది. యూసుఫ్ పఠాన్ ఆ జట్టును గెలిపించాడు.

12 మార్చి 2010లో కింగ్స్ పంజాబ్ %శ×%, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య చెన్నైలో సూపర్ ఓవర్ మ్యాచ్ జరిగింది. ఇరు జట్లు ఇరవై ఓవర్లలో 136పరుగుల మాత్రమే చేశాయి. దీంతో సూపర్ ఓవర్‌లో పంజాబ్ 18 పరుగులు చేసి విజయం సాధించింది.

16 ఏప్రిల్ 2013లో మరో సూపర్ ఓవర్ జరిగింది. ఇది బెంగళూరు, ఢిల్లీ డేర్‌డెవిల్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు 152 పరుగులు చేయడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. సూపర్ ఓవర్‌లో ఢిల్లీ ఇచ్చిన 12 పరుగులను రెండు బంతుల్లోనే చేసిన ఏబీ డివిలియర్స్ బెంగళూరును గెలిపించాడు.

19 ఏప్రిల్ 2013లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ మరో సూపర్ ఓవర్ ఆడారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు 130 పరుగులు చేశాయి. సూపర్ ఓవర్‌లో బెంగళూరు ఇచ్చిన టార్గెట్‌ను హైదరాబాద్ ఆ లక్ష్యాన్ని ఈజీగా ఛేదించింది.

29 ఏప్రిల్ 2014లో రాజస్థాన్ రాయల్స్ కోల్‌కతా మధ్య జరిగింది మరో సూపర్ ఓవర్. రాజస్థాన్ రాయల్స్ 11 పరుగులు చేసి విజయం సాధించింది.

21 ఏప్రిల్ 2015లో కింగ్స్ పంజాబ్ %శ×%తో రాజస్థాన్ రాయల్స్ ఆడాల్సి వచ్చింది. అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ సూపర్ ఓవర్‌లో 12 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

29 ఏప్రిల్ 2017లో ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్ మధ్య సూపర్ ఓవర్ ఫైట్ జరిగింది. ఇందులో ముంబై 11 పరుగులు ఛేదించి విజయం సాధించింది.

2 మే 2019లో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ మధ్య సూపర్ ఓవర్ జరిగింది. ఇందులో ముంబై ఇండియన్ 9 పరుగులు చేసి విజయానికి చేరుకుంది.

8 మే 2019లో ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా మధ్య ఢిల్లీలో సూపర్ ఓవర్ మ్యాచ్ జరిగింది. ఇందులో ఢిల్లీ క్యాపిటల్స్ పది పరుగులు చేసి విజయం సాధించింది.

20 సెప్టెంబర్ 2020లో ఢిల్లీ క్యాపిటల్స్, కింగ్స్ పంజాబ్ దుబాయ్‌లో ఓ మ్యాచ్‌లో సూపర్ ఓవర్ ఆడాయి. ఇందులో ఢిల్లీ రెండు పరుగులు ఛేదించి విజయాన్ని ముద్దాడింది.

28 సెప్టెంబర్ 2020లో దుబాయ్‌లోనే జరిగిన రాయల్ ఛాలెంజర్స్, ముంబై మధ్య జరిగిన సూపర్ ఓవర్‌లో ఆర్సీబీ గెలిచింది.

18 అక్టోబర్ 2020లో కోల్‌కతా నైట్‌రైడర్స్ సన్‌సైజర్స్ మధ్య అబుదాబిలో సూపర్ ఓవర్ మ్యాచ్ జరిగింది. ఇందులో కోలకతా రెండు పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

18 అక్టోబర్ 2020లో అదే రోజు రాత్రి దుబాయ్‌లో జరిగిన మరో మ్యాచ్ కూడా సూపర్ ఓవర్‌కు వెళ్లింది. ఇందులో ట్విస్ట్ ఏంటంటే ఆ జట్లు రెండుసార్లు సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. పంజాబ్ కింగ్స్, ముంబై మధ్య జరిగిన మొదటి సూపర్ ఓవర్ టై అయింది. రెండు జట్లు కూడా ఐదేసి పరుగులు చేశాయి. దీంతో రెండో సూపర్ ఓవర్ ఆడించారు. దీంటో పంజాబ్ 11 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది.

8 అక్టోబర్ 2021లో మ్యాచ్ కూడా దుబాయ్‌లో జరిగింది. ఈమ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ సూపర్ ఓవర్ ఆడాయి. ఢిల్లీ మూడు పరుగులు చేసి విజయం సాధించింది.

బుధవారం రాత్రి ఆడిన సూపర్ ఓవర్‌తో పోల్చుకుంటే 15 సూపర్ ఓవర్లు జరిగాయి. ఇందులో 2020లోనే ఎక్కువసూపర్ ఓవర్‌లు జరిగిన సీజన్‌గా రికార్డు ఉంది. ఎక్కువ సూపర్ ఓవర్లు ఆడిన జట్టుగా ముంబై ఇండియన్స్ పేరున రికార్డు ఉంది. ఇప్పటి వరకు ఆ జట్టు నాలుగు సూపర్ ఓవర్లు ఆడింది.

ఏంటీ సూపర్ ఓవర్

ఐపీఎల్‌లో మ్యాచ్‌లు టై అయినప్పుడు ఈ సూపర్ ఓవర్ ఆడాల్సి ఉంటుంది. రెండు జట్లు కూడా ఒక ఓవర్ బ్యాటింగ్ చేస్తాయి. క్లోజ్ ఫీల్డింగ్ పెట్టి ఆరు బంతులు వేయాల్సి ఉంటుంది. ఇలా రెండు జట్లకు ఛాన్స్ ఇస్తారు. ఎవరు ఎక్కువ స్కోర్ చేస్తారో వాళ్లను విజేతలుగా ప్రకటిస్తారు.

# సన్ రైజర్స్... మళ్లీ అదే పరిస్థితి!



సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఇవాళ ముంబయి ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ ఓటమిపాలైంది. వాంఖెడే స్టేడియంలో ఆసక్తికరంగా జరిగిన మ్యాచ్ లో ముంబయి ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో నెగ్గారు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 162 పరుగులు చేశారు. అనంతరం, 163 పరుగుల లక్ష్యఛేదనలో ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లకు 166 పరుగులు చేసి విజయభేరి మోగించింది. ర్యాన్ రికెల్టన్ 21, రోహిత్ శర్మ 26, విల్ జాక్స్ 36, సూర్యకుమార్ యాదవ్ 26, తిలక్ వర్మ 21 (నాటౌట్), కెప్టెన్ హార్దిక్ పాండ్యా 21 పరుగులు చేశారు.

ఆఖర్లో ముంబయి ఇండియన్స్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు కోల్పోయింది. అప్పటికి విజయానికి కావాల్సింది ఒక్క పరుగే. సన్ రైజర్స్ పేసర్ ఎషాన్ మలింగ ఆ ఓవర్లో హార్దిక్ పాండ్యా, నమన్ ధీర్ (0) లను అవుట్ చేశాడు. అయితే, ఆ తర్వాతి ఓవర్లో తిలక్ వర్మ ఫోర్ కొట్టడంతో ముంబయి విజయం సాధించింది. సన్ రైజర్స్ బౌలర్లలో కెప్టెన్ ప్యాట్ కమిన్స్3, ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ 1 వికెట్ తీశారు.

# సూర్యకుమార్ , శ్రేయస్, పృథ్వీషా తప్పనిసరిగా ఆడాల్సిందే





ముంబై క్రికెట్ అసోసియేషన్ సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ సహా ముంబై ఆటగాళ్లందరికీ కొత్తగా ఆదేశాలను జారీ చేసింది. ఇక నుంచి ముంబై తరపున క్రికెట్ ఆడే ఆటగాళ్లందరూ ముంబై టీ20 లీగ్‌లో పాల్గొనడం తప్పనిసరి అని ఎంసీఏ తెలిపింది. ఐపీఎల్ ఆవిర్భావం తర్వాత ఎన్నో టీ20 లీగ్ లు పుట్టుకొచ్చిన సంగతి తెలిసిందే. ముంబై టీ20 లీగ్ కూడా అలాంటిదే. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా గత రెండు సీజన్లుగా టీ20 ముంబై లీగ్ ను నిర్వహిస్తోంది. ఈక్రమంలోనే మే 26 నుంచి జూన్ 5 వరకు మూడో ఎడిషన్ నిర్వహించేందుకు ఎంసీఏ షెడ్యూల్ ను ఖరారు చేసింది. టీ20 ముంబై లీగ్ కు సంబంధించి ఈ సీజన్ ను ప్రత్యేకంగా నిలిపిందుకు గానూ.. దేశవాళీ క్రికెట్ లో ముంబైకి ఆడుతున్న టీమిండియా స్టార్లందరినీ రంగంలోకి దింపాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే అజింక్య రహానే, సూర్య కుమార్, శ్రేయాస్ అయ్యర్, శివం దూబే, పృథ్వీ షా వంటి ఆటగాళ్లు ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక కాకపోతే, వారు ఈ లీగ్ లో ఆడాల్సి ఉంటుందని ముంబై క్రికెట్ అసోసియేషన్ కొత్త ఆర్డర్ జారీ చేసింది. వీలైతే రోహిత్ శర్మను కూడా రంగంలోకి దింపి ఈ టీ20 ముంబై లీగ్ కు మరింత ప్రాచుర్యం కల్పించాలని యోచనలో ముంబై క్రికెట్ అసోసియేషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ముంబై క్రికెట్ అసోసియేషన్ అందరు ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడటం తప్పనిసరి చేసింది. భారత జాతీయ జట్టులో భాగమైన సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్, శివం దూబే సహా అందరు ఆటగాళ్లను కూడా ఈ లీగ్‌లో ఆడాలని ఆదేశించారు.

# ముగ్గురు క్రికెటర్లపై వేటు వేసిన బీసీసీఐ




టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ బృందంలో ముగ్గురిపై బీసీసీఐ వేటు వేసింది. అసిస్టెంట్ బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలె ఆస్ట్రేలియాలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు పేలవ ప్రదర్శన, డ్రెస్సింగ్ రూమ్ లీక్‌ల నేపథ్యంలో ముగ్గురి వేటు పడినట్లు తెలుస్తోంది. ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమై 1–3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఫలితంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ సిరీస్?లో రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచారు. కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్‌లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టాడు. ఇక ఈ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే చేశాడు. ఈ క్రమంలోనే ఆటతీరుపై సమీక్ష చేపట్టిన బీసీసీఐ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. రాహుల్ ద్రవిడ్ అనంతరం భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత తనకు సహాయం అందించేందుకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు, బౌలింగ్ కోచ్‌ను తీసుకున్నాడు. అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్ ఆటగాడు రైన్ టెన్ దస్కతేను అసిస్టెంట్ కోచ్‌లుగా పెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్? మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా ఎంపికచేసుకున్నాడు. అయితే, ఫీల్డింగ్ కోచ్‌గా అంతకుముందున్న దిలీప్‌ను కొనసాగించాడు. నాయర్?, దస్కతే ఇద్దరూ గంభీర్?తో కలిసి ఐపీఎల్?లో కోల్?కతా నైట్ రైడర్స్? జట్టుతో కలిసి పనిచేశారు. అయితే, తాజా నిర్ణయంపై గౌతమ్ గంభీర్ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. గంభీర్? కచ్చితంగా సపోర్ట్ స్టాఫ్ కావాలంటే బీసీసీఐ ఏం చేస్తుందో వేచి చూడాలని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# స్టార్క్ వల్లే ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచాం

## ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్



మిచెల్ స్టార్క్ అద్భుత బౌలింగ్‌తోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. అద్భుతమైన యార్కర్లతో మిచెల్ స్టార్క్ తమకు విజయాన్ని అందించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం సూపర్ ఓవర్‌కు దారి తీసిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన అక్షర్ పటేల్.. ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో గెలవడం సంతోషంగా ఉందని చెప్పాడు.'అంతా బాగుంది. ముగింపు అదిరింది. మాకు దక్కిన ఆరంభం.. పవర్ ప్లేలో మేం ధారళంగా పరుగులివ్వడంతో.. మేం కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయాల్సిందని నేను భావించా. కానీ టైమ్ ఔట్‌లో కేఎల్ రాహుల్, పోరెల్.. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా ఉందని చెప్పారు. 12, 13వ ఓవర్‌లో మాకు మూమెంటమ్ లభించింది. చివరికి మేం మంచి లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచాం. వికెట్ కాస్త స్టిక్కీగా ఉంది. కొత్త బ్యాటర్లకు వేగంగా పరుగులు చేయడం కష్టమైంది.రాజస్థాన్ పవర్ ప్లేలో వేగంగా పరుగులు చేసింది. దాంతో మాలో కాస్త ఆందోళన నెలకొంది. మేం వెంటనే టైమ్ ఔట్ తీసుకున్నాం. మా వాళ్లకు ఒక్కటే చెప్పా. ఈ లక్ష్యాన్ని చేధించడం వారికి అంత సులువు కాదు. బౌండరీలు కొట్టడం చాలా కష్టం. కాబట్టి మనం మనమీద నమ్మకం ఉంచి వికెట్ తీసే ప్రయత్నం చేయాలి. నేను చెప్పినట్లుగానే సెట్ బ్యాటర్లు ఔటైన తర్వాత మాకు కొన్ని వికెట్లు దక్కాయి. కొత్త బ్యాటర్లు కంగారు పడ్డారు. వేగంగా పరుగులు చేయాలనే ఆలోచనతో మూల్యం చెల్లించుకున్నారు. ఈ ఏడాది నేను పెద్దగా రాణించలేదు. కానీ జట్టు విజయాలు సాధిస్తుండటంతో నా ఆత్మవిశ్వాసం సన్నగిల్లలేదు. కానీ నేను నాయకుడిగా జట్టు విజయాల్లో భాగం కావాలని భావించాను. నేను నా విధానంపై ఫోకస్ పెట్టాను. దాంతో ఈ రోజు బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించగలిగాను. ఫైనల్ ఓవర్‌లో స్టార్క్ మాత్రమే రాణించగలడని నేను నమ్మాను. అతనే మమ్మల్ని గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అతను 20వ ఓవర్‌తో పాటు సూపర్ ఓవర్ బౌలింగ్ చేశాడు. 12 బంతులకు 12 యార్కర్లు వేసాడు. అందుకే అతను ఆస్ట్రేలియా లెజెండ్ అయ్యాడు. గత మ్యాచ్ ఓడిపోవడం మాకు కలిసొచ్చింది.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు. 18వ ఓవర్‌లో క్రీజులో సెట్ అయిన నితీష్ రాణాను ఔట్ చేసి మిచెల్ స్టార్క్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ ఓవర్‌లో 8 పరుగులు మాత్రమే ఇచ్చిన అతను ఆఖరి ఓవర్‌లో 9 పరుగులు ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కచ్చితమైన యార్కర్లతో మ్యాచ్‌ను టైగా మార్చాడు. సూపర్ ఓవర్‌లోనూ యార్కర్లతో రాజస్థాన్ బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 188 పరుగులు చేసింది. అభిషేక్ పోరెల్(37 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 49), కేఎల్ రాహుల్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/32) రెండు వికెట్లు తీయగా.. మహీష్ తీక్షణ(1/40), వానిందు హసరంగా(1/38) చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 188 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51), నితీష్ రాణా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్(1/23), కుల్దీప్ యాదవ్(1/33), మిచెల్ స్టార్క్(1/36) తలో వికెట్ తీసారు.

# జట్టులో బాధ్యతలు అందుకున్నా..

## అర్షదీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్ 2025లో భాగంగా మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆర్సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ తలపడేందుకు రెడీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ కీలక పేసర్ అర్షదీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ జట్టుతో తన ప్రయాణం ఎలా సాగుతోంది, కెరీర్ ప్రారంభంలోనే జట్టు తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించింది, సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్ కు తాను ఎలా ఫీల్ అవుతాడో అన్నీ చెప్పుకొచ్చాడు. 'కాండిడ్ విత్ కింగ్స్' అనే కార్యక్రమంలో వీటి గురించి మాట్లాడాడు. తన కెరీర్ ప్రారంభ దశ నుంచే జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నట్లు అర్షదీప్ సింగ్ తెలిపాడు. "పంజాబ్ కింగ్స్‌కు వచ్చిన తొలి సంవత్సరం మినహా.. ఆ తర్వాత అంత నాకు నేను ఓ సీనియర్ లా భావిస్తూ కెరీర్ లో ముందుకు సాగాను. గత ఏడు సంవత్సరాలుగా ఈ జట్టుతో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. తొలి ఏడాది గడిచాక.. నాకు పెద్ద బాధ్యతలు అప్పగించారని నాకు నేనే అనుకుంటూ ఆడటం ప్రారంభించాను. ఇది నన్ను ఆటగాడిగా, వ్యక్తిగా ఎదగడానికి ఎంతగానో సాయపడింది." అని పేర్కొన్నాడు.కెరీర్ ప్రారంభంలోనే వృద్ధి చెందడం.. ఆట పట్ల తన విధానాన్ని, దృక్పథాన్ని ఎంతో మార్చిందని.. ముఖ్యంగా తీవ్ర ఒత్తిడి పరిస్థితుల్లో ఎలా ఉండాలనేది నేర్పించిందో వివరించాడు: "నా పాత్రలో వృద్ధి, కెరీర్ లో ఎదుగుదల త్వరగా వచ్చింది. దీంతో కీలక సమయాల్లో తప్పులు ఎలా చేయకుండా ఉండాలో తెలుసుకున్నాను. పక్కా ప్రణాళిక ప్రకారం పని చేయకపోతే జట్టు తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని తెలుసుకున్నాను. అందుకే తక్కువ సమయంలోనే బాధ్యతాయుతంగా మారి, నన్ను నేను సీనియర్‌గా భావించుకోవడం, వారిలా ఆలోచించడం ప్రారంభించాను." అని చెప్పుకొచ్చాడు.సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌ను తాను ఎలా స్వీకరిస్తాడో చెప్పాడు అర్షదీప్ సింగ్. "నా కెరీర్‌లో ఎన్నో ఎత్తులు, పతనాలు చూశాను. చాలా తక్కువ సమయంలోనే పెద్ద విజయాల్ని చూశాను, అలానే క్లిష్ట పరిస్థితుల్తని చూశాను. అయితే ఈ ట్రోల్స్ నాకు ఎంతో ఫన్నీగా, ఎంటర్‌టైనింగ్‌గా ఉంటాయి. వారి క్రియేటివిటీ, మీమ్స్ చూసి తెగ నవ్వుతుంటాను. ఆ మీమ్స్‌ను, మెసేజెస్‌ను సేవ్ చేసుకుని తర్వాత ఉపయోగించాలనుకునేవాడిని. కానీ ఇప్పుడు వాటిని పెద్దగా పట్టించుకోను. అయినా కూడా మీమర్స్, ట్రోలర్స్ క్రియేటివిటీ చూసి నవ్వుకుంటూ ఎంజాయ్ చేస్తుంటాను. " అని చెప్పారు.

# 'కోర్ట్' మరో రికార్డ్!




నటుడు నాని సమర్పణలో, 'వాల్ పోస్టర్' సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన 'కోర్ట్' చిత్రానికి రామ్ జగదీష్ తొలిసారిగా దర్శకత్వం వహించారు. సుమారు 10 కోట్ల పరిమిత బడ్జెట్‌తో, పెద్ద స్టార్ క్యాస్టింగ్ లేకుండా తెరకెక్కినప్పటికీ, 'కోర్ట్' సినిమా తన బలమైన కథనం, వాస్తవిక చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా న్యాయ వ్యవస్థను చూపించిన తీరు, నటీనటుల ప్రతిభ సినిమా విజయానికి కీలకమయ్యాయి.

ప్రారంభం నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయిన ఈ చిత్రం, తొలి రోజే 8 కోట్లు వసూలు చేసి సత్తా చాటింది. మొదటి వారాంతం ముగిసేసరికి 23 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద పట్టు నిలుపుకుంది. ఇక రెండో వారం ముగిసే సమయానికి, ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వసూళ్లు 50 కోట్ల మార్కును దాటడం విశేషం. తెలుగులో ఒక కోర్ట్ రూమ్ డ్రామా ఈ స్థాయి వసూళ్లు సాధించడం అరుదని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 11వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్ల నుంచి మాత్రమే కాదు, ఓటీటీ వైపు నుంచి కూడా ఈ సినిమాకి అనూహ్యమైన రెస్పాన్స్ లభిస్తోంది. నాన్ ఇంగ్లిష్ చిత్రాల విభాగంలో .. గ్లోబల్ గా 5వ స్థానంలో ఈ సినిమా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాకి ఈ స్థాయి రెస్పాన్స్ వస్తుండటం విశేషమంటూ మేకర్స్ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా నటి అభినయ వివాహం





బహుభాషా నటి అభినయ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆమె తన చిరకాల ప్రియుడు, హైదరాబాద్‌కు చెందిన వేగేశ్న కార్తీక్(సన్నీ వర్మ)తో ఏడడుగులు వేశారు. జూబ్లీహిల్స్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అభినయ, కార్తీక్ చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరు పెద్దల అంగీకారంతో పెళ్లి బంధంలోకి అడుగు పెట్టారు. అభినయ 2008లో రవితేజ హీరోగా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'నేనింతే' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించిన 'ముక్తి అమ్మన్' అనే సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.అభినయ గతంలో తమిళ స్టార్ హీరో విశాల్‌తో కలిసి 'మార్క్ ఆంటోనీ' అనే సినిమాలో నటించారు. ఆ క్రమంలో ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ పుకార్లపై విశాల్‌తో పాటు అభినయ కూడా స్పందించారు. అప్పుడే తన లాంగ్ టర్మ్ రిలేషన్, ప్రియుడి గురించి మీడియాకు అభినయ వివరించడంతో పాటు కార్తీక్ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి పుకార్లకు చెక్ పెట్టారు. ఈ క్రమంలో మార్చి 9న అభినయ, కార్తీక్ నిశ్చితార్థం జరిగింది. నిన్న వివాహ బంధంతో ఇద్దరూ ఒకటయ్యారు. ఈ నెల 20న రిసెప్షన్ నిర్వహించనున్నారు.



# అందుకే లైమ్ లైట్ లో ఉండలేకపోయా!

%బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి.

సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది.తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది.

దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.




# అంతర్జాతీయంగా మరో ఘనత సాధించిన 'బాహుబలి-1'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకదిగ్గజం రాజమౌళి కాంబినేషన్లో వచ్చిన 'బాహుబలి' చిత్రాలు భారతీయ సినీ పరిశ్రమ ఘనతను తార స్థాయికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా టాలీవుడ్ సత్తాను ఈ సినిమాలు విశ్వవ్యాప్తం చేశాయి. తాజాగా 'బాహుబలి-1' సినిమా అంతర్జాతీయంగా మరో ఘనతను సాధించింది. 'బాహుబలి-1' సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసి ప్రభంజనం సృష్టించింది. తాజాగా నెట్ ఫ్లిక్స్ వేదికగా ఇప్పుడు స్పానిష్ భాషలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్పానిష్ భాషలో ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాను అంతర్జాతీయ మాధ్యమాల్లో మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలని నెట్ ఫ్లిక్స్ భావిస్తోంది.ఈ చిత్రంలో అనుష్క, తమన్నా, రానా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్, కిచ్చా సుదీప్ తదితరులు ప్రధాన ప్రాత్రలు పోషించారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందించారు. ఆర్కా మీడియా వర్క్ ఈ చిత్రాన్ని నిర్మించింది. 2015 జులై 10 ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రూ. 180 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం... అఖండ విజయాన్ని సాధించి రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసింది.



# పూరి సినిమాలో రాధికా ఆప్టే

విలక్షణ పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సౌత్ లో కూడా ఆమె కొన్ని సినిమాలు చేసింది. ఆ తర్వాత అదే సౌత్ నటుడిపై ఆమె కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు కూడా చేసింది. అలా సౌత్ సినిమాలకు ఆమె దూరమైంది. తమిళ్‌లో ఆమె ధోని, కబాలి లాంటి సినిమాల్లో నటించింది. ఇక తెలుగులో లయన్, లెజెండ్ సినిమాల్లో కనిపించింది. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య బిడ్డకు జన్మనిచ్చిన రాధికా ఆప్టే, మళ్లీ సినిమాల్లోకి రావాలనుకుంటోంది. తన సినిమాలో ఓ పాత్ర కోసం రాధిక ఆప్టేను సంప్రదించాడట దర్శకుడు పూరి జగన్నాధ్. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా రాబోతోంది. ఇప్పటికే సీనియర్ నటి టబును ఓ కీలక పాత్ర కోసం తీసుకున్నారు. ఇప్పుడు సేతుపతికి జోడీగా రాధికా ఆప్టేని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ లో సెట్స్ పైకి వస్తుంది. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. పూరి, విజయ్ సేతుపతి, రాధికా ఆప్టే కాంబినేషన్ అంటే చూడ్డానికి ఆసక్తికరంగా ఉంటుంది.




# థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే చిత్రం'చౌర్య పాఠం'

బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-, కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ టాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. చౌర్య పాఠం సినిమా ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. బుధవారం మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ "అంతా కొత్తవారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే.అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. మౌత్ పబ్లిసిటీ పై నమ్మకంతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు.ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న సమయంలో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ ఇది"అని అన్నారు. హీరో ఇంద్రా రామ్ మాట్లాడుతూ "ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది"అని తెలిపారు. డైరెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ "ఈ సినిమా కోసం ఇంద్ర చాలా కష్టపడ్డాడు. థియేటర్స్‌లో సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ, రోల్ రీడా, క్రిష్ పాల్గొన్నారు.

# 'సారంగపాణి జాతకం'ట్రైలర్ టాక్ : ఇదేమి హస్త ప్రయోగం కాదు..




ఈ వేసవి కాలంలో కుటుంబం మొత్తం కలిసి చూడదగ్గ సరికొత్త కామెడీ ఎంటర్టైనర్‌ను వెతుకుతున్న ప్రేక్షకులకోసం 'సారంగపాణి జాతకం' అనే కామెడీ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రియదర్శి హీరోగా, మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్ రీసెంట్ గా విడుదలయ్యింది. ఇక ఈ సినిమా పలు ఫన్నీ సీన్స్ తో ఫుల్ లెంగ్త్ ఫన్నీ ఎంటర్టైనర్ అని ఒక క్లారిటీ ఇచ్చేసింది. ట్రైలర్ లో ముఖ్యంగా ప్రియదర్శి, వెన్నెల కిశోర్ మధ్య జరిగే సంభాషణలు కథకు బలంగా నిలుస్తున్నాయి. జాతకం, చేతిరేఖల విశ్లేషణ నుండి హత్యలపై కామెడీ సీన్స్ వరకు ఈ రెండు పాత్రధారులు తమ స్టైల్‌లో వినోదాన్ని అందిస్తున్నారు. రోపా కొడువయూర్ హీరోయిన్‌గా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించారు. కామెడీ టైమింగ్‌లో ఎప్పుడూ మెప్పించే వైవా హర్ష కూడా తన కామెడీ పంచ్‌లతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండోసారి బ్లాక్‌బస్టర్ ప్రియదర్శి పాత్ర ఓ చేతిరేఖలు నమ్మే వ్యక్తిగా కనిపించనుంది. అతడి నమ్మకాలు, ఆస్ట్రాలజీపై విశ్వాసాలు కథను భిన్న కోణంలో తీసుకెళ్తాయి. కామెడీ నేపథ్యంలో మర్డర్ మిస్టరీని కూడా మిక్స్ చేసి రూపొందించిన రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. హీరో జాతకం నుంచి జీవితాన్నే మార్చుకోవాలని చూసే కోసం రకరకాల పరిస్థితులకు దారి తీస్తున్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్ చివర్లో హర్ష చెప్పే డైలాగ్ "ఇలాంటి వాళ్లను పెంచి పెద్దచేశావా?" అన్న తీరు ప్రేక్షకులను నవ్వించకుండా ఉండదు. అలాగే అన్ని నువ్వే చేసుకోవడానికి ఇదేమి హస్త ప్రయోగం కాదు.. హత్య ప్రయత్నం అంటూ వెన్నల కిషోర్ చెప్పిన విధానం కూడా మరింత హైలెట్ అయ్యింది. ఈ డైలాగ్‌తో ట్రైలర్ ముగియడం సినిమాపై క్యూరియాసిటీ పెంచేలా ఉంది. ఇది ఓ క్లాస్, మాస్ అందరికీ నచ్చే కామెడీ అని చెప్పవచ్చు.